మీ గళం.. మా కలం...
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :283 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 14-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



# కాంగ్రెస్ VS బీఆర్ఎస్

హైదరాబాద్, మార్చి 13: అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం. స్టేచర్ గురించి ముందు మాట్లాడింది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. "కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. 'హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి" అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.హరీష్ రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. వీళ్ళు పది సంవత్సరాలు 2లో

# ఇకపై క్యూఆర్ కోడ్‌తో..
## 'స్మార్ట్' రేషన్ కార్డులు వచ్చేస్తున్నాయోచ్..



తెలంగాణ సర్కార్ జనవరి 26 నుంచి రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను ప్రారంభించిన విషయం తెలిసిందే. లక్షల మంది అప్లయ్ చేసుకున్నప్పటికీ.. గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో.. కార్డులు పెండింగ్‌లో ఉన్నాయి. అయితే రేవంత్ సర్కార్.. ప్రజావాణి, ప్రజాపాలన, కులగణన సర్వేతో పాటుగా.. మీ-సేవ సెంటర్ల ద్వారా కూడా దరఖాస్తులు తీసుకొని అర్హులకు కార్డులు మంజూరు చేసేందుకు పౌరసరఫరాల శాఖ సిద్ధమవుతోంది. అయితే కొత్తగా జారీ చేసే రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న మాదిరిగా కాకుండా స్మార్ట్ కార్డుల రూపంలో ఇచ్చేందుకు రెడీ అయింది. ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుకు ఓ క్యూఆర్ కోడ్ పెట్టాలని అధికారులు నిర్ణయించారు. స్మార్ట్ కార్డు ఎలా ఉండాలన్న విషయంపై ఇప్పటికే వివిధ రకాల డిజైన్లను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ డిజైన్ల ప్రక్రియ కొద్దిరోజుల్లో కొలిక్కి రానున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో కొత్తగా దాదాపు 20 లక్షల మంది రేషర్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. వారిలో అర్హులను ఎంపిక చేసి కొత్త కార్డులు ఇవ్వాల్సి ఉంది. చాలావరకు జిల్లాల్లో ఈ మేరకు వడపోత కూడా అయిపోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మార్చి 1 నుంచి.. మిగిలిన జిల్లాల్లో మార్చి 8 నుంచే కొత్త రేషన్‌కార్డులు ప్రజలకు ఇవ్వనున్నారు. అయితే మునపటి కార్డుల్లా కాకుండా.. 'స్మార్ట్' కార్డు రూపంలో ఇస్తూ ఉండటంతో జారీ ప్రక్రియ లేటయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.అంతేకాదు ఆల్రెడీ ఉన్న రేషన్ కార్డులను సైతం స్మార్ట్ కార్డులుగా మార్చనున్నారు. ఈ ప్రక్రియ కోసం ప్రభుత్వం టెండర్లు పిలిచింది. బిడ్స్ దాఖలుకు మార్చి 25వ తేదీ వరకు ఫైనల్ డేట్ ఇచ్చారు. కొత్త కార్డులతో పాటుగా.. ఇప్పటికే రేషన్‌కార్డు ఉన్నవారికి సైతం క్యూఆర్ కోడ్‌తో స్మార్ట్ రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సివిల్ సప్లయ్ శాఖ ఇప్పటికే టెండర్లు పిలిచింది. బిడ్స్ దాఖలుకు మార్చి 25వ తేదీ వరకు తుది గడువు ఇచ్చారు. మహిళల ఫొటోతోనే కార్డులు జారీ చేయనున్నట్లు సమాచారం.

# సీఎం రేవంత్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానం!



లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో వాటిల్లే నష్టాలపై చర్చించేందుకు ఉద్దేశించిన సమావేశానికి రావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో సీఎం రేవంత్‌ను తమిళనాడు మంత్రి టీకే నెహ్రూ ఆధ్వర్యంలోని డీఎంకే ప్రతినిధి బృందం కలిసి, స్టాలిన్ తరఫున ఈ ఆహ్వానం అందించింది. నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టం చర్చించేందుకు ముఖ్యమంత్రులు, మాజీ ముఖ్యమంత్రులతో ఈ నెల 22న స్టాలిన్ సమావేశం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.లోక్ సభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ అంశంపై ఏపీ, తెలంగాణతో 2లో

# ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వడంపై సీఎం క్లారిటీ



న్యూఢిల్లీ, మార్చి 13: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకే సారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫోటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. కేంద్ర కేబినెట్‌లో ఉన్న నిర్మలా సీతారామన్ గతంలో తమిళనాడుకు మెట్రో ప్రకటనలో కీలక పాత్ర పోషించారన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణ రాష్ట్రం అంశాలను పట్టించుకోవడం లేదని 2లో

# తెలంగాణ అసెంబ్లీ నుంచి జగదీష్‌రెడ్డి సస్పెన్షన్

స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని చర్యలు తీసుకున్నారు. జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు స్పీకర్‌ను కించపరిచేలా ఉన్నాయంటూ అధికార పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పరిణామాలతో స్పీకర్ సభను వాయిదా వేశారు. సభ వాయిదా అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను ఆయన ఛాంబర్‌లో కలిశారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలన్నారు మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు. స్పీకర్‌ను జగదీష్‌రెడ్డి అవమానించలేదన్నారు. సభ మీ ఒక్కరిది కాదు..అందరిది అని మాత్రమే జగదీష్ రెడ్డి అన్నారని.. మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని కామెంట్ 2లో



# మద్యం ప్రియులకో బ్యాడ్ న్యూస్..

హైదరాబాద్ సిటీ: హోలీ సందర్భంగా ఈనెల 14 గురువారం మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తూ రాచకొండ, సైబరాబాద్ సీపీలు ఆదేశాలు జారీ చేశారు. నగరంలోని కల్లు దుకాణాలు, వైన్ షాపులు బార్ అండ్ రెస్టారెంట్లలో శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గ్రూప్ 2 టాప్ ర్యాంకర్ హరవర్ధన్‌రెడ్డి



టీజీపీఎస్సీ గ్రూప్ 2 ఫలితాలు మార్చి 11వ తేదీన విడుదలైన సంగతి తెలిసిందే. మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులకు సంబంధించి జనరల్ ర్యాంకులను కమిషన్ ప్రకటించింది. మొత్తం 4 పేపర్లకు జరిగిన గ్రూప్ 2 పరీక్షలో నారు వెంకట హరవర్ధన్ (ఓసీ) 447.088 మార్కులతో టాప్ ర్యాంకు సొంతం చేసుకున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన హర్ష వర్ధన్ రెడ్డి.. 'మళ్లీ మళ్లీ రివిజన్ చేయడమే తన విజయ రహస్యం' అని అన్నాడు. ఖమ్మం జిల్లాకి చెందిన నారు వెంకట హరవర్ధన్‌రెడ్డి ఎటువంటి శిక్షణ తీసుకోకుండానే ఇంట్లోనే పరీక్షకు సన్నద్ధమై గ్రూప్ 2లో సత్తా చాటాడు.హరవర్ధన్‌రెడ్డి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా. తండ్రి రమణారెడ్డి సూర్యాపేట జిల్లా కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ 2లో

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

చేయని అభివృద్ధిలో 15 నెలల్లో చేస్తే తల ఎక్కడ పెట్టుకోవాలో తెలుస్తలేదన్నారు. 'మీలా దొంగ దీక్షలు చేయలేదు. పెట్రోల్ దొరికినా అగ్గిపెట్టె దొరకలేదు అనే విధంగా మేము చేయలే. ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.. నోరు అదుపులో పెట్టుకో. మీ బలుపు, వాపు మీ దగ్గరే పెట్టుకోండి. హరీష్ రావు తస్మాత్ జాగ్రత్త బిడ్డ. నిన్ను గ్రామాల్లో తరిమికొట్టే రోజులు ముందు ఉన్నాయి. మీరు చేసిన తప్పులు, అప్పులు సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. ఇది చూసి ఓర్వలేకే దిగజారుడు రాజకీయాలు. ఈరోజు రాష్ట్రం దివాలా తీయడానికి కారణం మీ మామ అల్లుళ్లు. సిగ్గులేకుండా ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీష్ రావు క్షమాపణలు చెప్పాలి' అంటూ ఐలయ్య డిమాండ్ చేశారు.రాష్ట్రంలో మూడు లక్షల పిచ్చి కుక్కలు ఉన్నాయని.. ఆ పిచ్చి కుక్కల అధ్యక్షుడే రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలన చేసే ప్రయత్నం చేయాలి కానీ ఇలాంటి పరిస్థితులు రాకూడదన్నారు.15 నెలల స్కాంగ్రెస్ పాలన.. 15 నెలలు 15 స్కాములు జరిగాయన్నారు. ఈ స్కాంగ్రెస్ పాలలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరును ప్రజలు చూస్తున్నారన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ అభివృద్ధిని దేశానికి చూపెట్టారు కేసీఆర్ అని అన్నారు. సిగ్గు, శరం లేకుండా కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారని మండిపడ్డారు. సభా ప్రతిపక్ష నేత చావు కోరుతున్నారన్నారు. వందల మంది ఎల్ఓపీ లీడర్లు అయ్యారు కానీ ఎవరు కూడా చావును కోరుకోలేదన్నారు. మొరిగే కుక్కలు మొరుగుతూనే ఉంటాయని.. కొండను చూసి కుక్కలు మొరిగితే కొండకు చేటా అని అన్నారు. 'కేసీఆర్ చావాలని నువ్వు కోరుకుంటున్నావు. కానీ కేసీఆర్ చచ్చే వ్యక్తి కాదు తెలంగాణను చావు నోట్లో తలపెట్టి తెచ్చిన వ్యక్తి కేసీఆర్. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేదా.. ఈ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి తర్వాత అయ్యేవాడా. నీకు రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ అనే విషయం గుర్తు పెట్టుకో' అని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ప్రజలు పెడుతున్న శాపనార్థాలకు కుక్క చావు చచ్చేది రేవంత్ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతులు రైతుబంధు రాలేదని, రుణమాఫీ కాలేదని నీళ్లు రాక పంటలు ఎండిపోతున్నాయని ఒక జర్నలిస్టుకు ఇంటర్వ్యూ ఇస్తే ఆ జర్నలిస్టును బెయిల్ రాకుండా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించారు. 'నువ్వు సక్కగా పాలన చేస్తే జర్నలిస్టులు రైతులు నిన్ను తిట్టేవారు కాదు కదా. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి' అంటూ పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. నిన్ను ఒక సీఎంగా చూస్తున్నాం. తెలంగాణ సీఎం అని రేవంత్ రెడ్డి అనుకుంటే పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. ఒక తండ్రిలాగా ఉన్న కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు. తెలంగాణ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి' అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

# శిథిలావస్థలో లక్ష్మాపురం వాటర్ ప్లాంట్

## జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి 2010లో మంజూరు

## బోరులో నీరు ఎండిపోవడంతో ఉపయోగంలో లేని వాటర్ ప్లాంట్

## వాడకపోవడంతో తుప్పు పట్టిన మోటార్లు

## బాగు చేపించి ఉపయోగంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యేకు గ్రామ ప్రజల వేడుకోలు

నాగారం నమస్తే హైదరాబాద్:( మార్చి 13) నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ప్లాంట్ శిథిలావస్థలో కూరుకుపోయింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ నల్గొండ ద్వారా 2009 - 2010 బ్యాచ్ లో అప్పటి ప్రభుత్వ హయాంలో మూడు లక్షల ముప్పై రెండు వేల రెండు వందల రూపాయలతో వాటర్ ప్లాంట్ యొక్క మిషన్లు మోటార్లు మంజూరు చేయడం జరిగింది. 2011 వ సంవత్సరంలో వాటర్ ప్లాంట్ రూమును కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవిటి వెంకన్న మరి కొంతమంది దాతల సహకారంతో నిర్మించారు. కొంతకాలం సజావుగా నడిపించారు. ఆ తర్వాత బోరులో నీరు ఎండిపోవడంతో దాన్ని అలాగే వదిలేయడం జరిగింది. వాటర్షెడ్ పథకం 2018 సంవత్సరానికి క్లోజ్ అవడంతో అప్పటి నుండి వాటర్ ప్లాంట్ ని ఎవరు పట్టించుకోక పోవడంతో మిషన్లు,మోటర్లు తుప్పు పట్టి శిధిలావస్థకు చేరాయని మాజి వాటర్ షెడ్ చైర్మన్ శాగంటి సత్తయ్య అన్నారు. లక్ష్మాపురం గ్రామంలో భూగర్భ జలాలు ఫ్లోట్రిక్డ్ తో నిండిపోవడంతో జనాలు బోరు నీటిని తాగలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండాకాలం కావడంతో మిషన్ భగీరథ ద్వారా సమయానికి నీళ్లు రాక ఒక రోజు వస్తే నాలుగు రోజులు రాకపోవడంతో త్రాగు నీటి కోనం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బయట నుంచి కొనుక్కొని తాగుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో ఉన్నటువంటి వాటర్ ప్లాంట్ ని రిపేరు చేసి వినియోగంలోకి తీసుకువచ్చి త్రాగు నీటిని అందించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.





# స్నేహితుని కుటుంబానికి చేయూత

నాగారం,నమస్తే హైదరాబాద్: (మార్చి 13) మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన జోగు ప్రేమ్ సాగర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు . వారి కుమారులు సంపత్, శ్రావణ్ ల 2000-2001 బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితులు మృతునికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 28 వేల రూపాయలు నగదు ఆర్థిక సహాయం అందజేసి స్నేహితుల కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# తెలంగాణ అసెంబ్లీ నుంచి జగదీష్‌రెడ్డి సస్పెన్షన్

చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీదని.. సభను ఎందుకు వాయిదా వేశారో అర్థంకావడం లేదన్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ స్పీకర్‌తో పలువురు మంత్రులు సమావేశమయ్యారు. సభలో జరిగిన అంశంపై ఆయనతో చర్చించారు. జగదీష్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని అధికార పార్టీ డిమాండ్ చేస్తున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. అంతకుముందు సభలో జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సభ మీ సొంతం కాదని స్పీకర్‌ను ఉద్దేశించి అన్నారు జగదీష్‌రెడ్డి. ఆయన వ్యాఖ్యలపై అధికార పక్షం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ పరిణామంతో సభలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. స్పీకర్ అధికారాలు, సభ్యుల హక్కులు ఏంటో తేలాలని.. సభా సంప్రదాయాలు ఏంటో తేలాకే మాట్లాడతానని జగదీష్ రెడ్డి అన్నారు. దళిత స్పీకర్‌ను జగదీష్ అవమానించారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండిపడ్డారు. జగదీష్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. ఆయనను సస్పెండ్ చేయాలన్నారు. మరోవైపు ఈ అంశంపై ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్‌తో మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. అసెంబ్లీలో జరిగిన పరిణామాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. స్పీకర్‌పై జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలకు తదుపరి కార్యాచరణపై సీఎంతో చర్చించారు. అటు స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు.

# ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ ఇవ్వడంపై సీఎం క్లారిటీ

విమర్శించారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేస్తామన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతిస్తే సరిపోతుందని.. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. తెలంగాణలో ఏప్రిల్ నెలలో మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 60 దేశాల నుంచి అతిథులను ఆహ్వానిస్తున్నామన్నారు. దానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి అనుమతి కావాలని.. అందుకే విదేశాంగ శాఖ మంత్రిని కలుస్తున్నట్లు తెలిపారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పంటలు ఎండిపోయినా, ప్రజలు ప్రాణాలు పోతున్నా బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం రేవంత్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానం!

పాటు కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీల అధినేతలను స్టాలిన్ అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలతో పాటు ఎన్డీయే కూటమిలో ఉన్న ప్రాంతీయ పార్టీలకు, ఏ కూటమిలో లేని తటస్థ పార్టీలకు కూడా స్టాలిన్ ఆహ్వానాలు పంపారు.

# గ్రూప్ 2 టాప్ ర్యాంకర్ హరవర్ధన్‌రెడ్డి

జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. వీరి కుటుంబం ప్రస్తుతం విజయవాడలో ఉంటోంది. హరవర్ధన్‌రెడ్డి 2021లో తాడేపల్లిగూడెం నిట్‌లో బీటెక్ పూర్తి చేశాడు. అప్పటి నుంచే పోటీ పరీక్షలకు సన్నద్ధత ప్రారంభించాడు. కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో 2021 మే నుంచి ఏడాదిపాటు ఆన్‌లైన్‌లో ఢిల్లీ నుంచి శిక్షణ తీసుకున్నాడు. 2022 డిసెంబరులో గ్రూప్ 2 నోటిఫికేషన్ రావడంతో అప్పటి నుంచి సన్నద్ధత ప్రారంభించాడు. గతేడాది వచ్చిన గ్రూప్ 4 ఫలితాల్లో 338వ ర్యాంకు వచ్చినా ఉద్యోగంలో చేరలేదు. ప్రామాణిక పుస్తకాలను చదివానని, రోజుకు 8 నుంచి 12 గంటలు ప్రిపరేషన్ సాగించినట్లు తెలిపాడు. చదివేటప్పుడు ఒకే పోటి పరీక్ష మీద శ్రద్ధ పెట్టి చదవాలని, పాత ప్రశ్నపత్రాలు అర్థం చేసుకోని చదివితే టాప్ మార్కులు వస్తాయని అన్నాడు. తండ్రి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో తాను కూడా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఉద్దేశంతో సన్నద్ధమవుతున్నట్లు తెలిపాడు. సివిల్స్‌లో విజయమే లక్ష్యంగా పరీక్షలకు ప్రిపేరవుతున్నట్లు తెలిపాడు. అయితే సన్నద్ధతలో తండ్రి రమణారెడ్డి సలహాలు, సూచనలు తీసుకుంటానని, ఇంట్లో సొంతంగా చదివే సమయంలో అమ్మ వసుంధర ఎంతో ప్రోత్సాహం అందిస్తుందని తెలిపాడు. రోజు క్రమం తప్పకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే పోటీ పరీక్షలో విజయం సాధించడం కష్టమేం కాదని హరవర్ధన్‌రెడ్డి తెలిపారు. 2021లో బీటెక్ పూర్తి చేసిన వెంటనే పోటీ పరీక్షలకు సిద్ధమైనట్లు చెప్పారు.

# ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సంచలన కామెంట్స్

హైదరాబాద్: నియోజకవర్గంలోని కొందరు కార్పొరేటర్లు నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చేపడుతున్న కట్టడాల వద్ద వసూళ్లకు మరిగి వత్తాసు పలుకుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోకుండా అన్ని నిబంధనలతో ఎవరికీ తలొంచకుండా నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రజలకు సూచించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రూ.71లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సరస్వతీనగర్‌లో రూ.18లక్షలతో నీటి స్తబ్దత తొలగింపు, సీసీ రోడ్ల నిర్మాణం, రూ.10లక్షల అంచనా వ్యయంతో వీరన్నగుట్టలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, టీ.నగర్‌లో రూ.11 లక్షలతో, వీరన్నగుట్టలో రూ.10.50లక్షలతో, విజయ్‌నగర్ కాలనీలో రూ. 21.50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. హతిగూడ చెరువుకు ఎఫ్‌టీఎల్ పరిధి ఉన్నప్పటికీ కొందరు బీజేపీ నాయకులు తమతో సత్సంబంధంగా ఉన్నవారి ప్లాట్లను టార్గెట్ చేసుకుని వారి ప్లాట్ల గుండా కందకం తొలగిస్తున్నారన్నారు. మన్సూరాబాద్‌లోని శివంహిల్స్, టీ.నగర్, దుర్గానగర్, వీరన్నగుట్ట ప్రాంతాల్లో మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, వాటిని త్వరలోనే చేపడతామన్నారు. విజయవాడ నేషనల్ హైవే ఎత్తుగా ఉండడంతో దానికి ఆనుకుని ఉన్న కాలనీల్లోకి రాకపోకలు సాగించడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూటర్న్ లేక తలెత్తుతున్న ఇబ్బందులను రహదారి పనులు పూర్తయిన వెంటనే అవసరమైన చోట యూటర్న్ ఏర్పాటు చేసేలా ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరిస్తానన్నారు.

NH paper 14-03-25 (4).pmd 2 3/13/2025, 10:58 PM

## సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి ఎస్సై ఎం. ఐలయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 13) సంతోషకర వాతావరణంలో హెూలీ పండుగలు జరుపుకోవాలని ఎస్ ఐ ఎం. ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండల ప్రజలకు హెూలీ పండుగ సందర్భంగా నాగారం మండల ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని, యువత ఆదర్శంగా ఉండాలని,ప్రమాదాలకు దూరంగా ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని,నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని,పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ నేమురు గొమ్ముల డాక్టర్ సుధాకర్ రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కడవెండి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్,జేరిపోతుల సాయిలు,బిల్లా యాదవ రెడ్డి. మాజీ ఏఎంసి డైరెక్టర్ కూతాటి నరసింహులు, మేకపోతుల నరసింహులు,యువజన నాయకులు గుండె రమేష్,ఉప్పుల సామ్రాట్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.తదితరులు. పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి సస్పెన్షన్ పిరికిపంద చర్య

### జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వేయాలి

### తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 13: అసెంబ్లీలో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి అక్రామ సస్పెన్షన్ కి నిరసనగా తుంగతుర్తి సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మ ను గురువారం బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ జగదీష్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల సంక్షేమం కోసం పోరాడుతున్న టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో ఉంటే కాంగ్రెస్ చేసిన మోసాలు అన్యాయాలు అబద్ధాలు అన్ని ప్రజలకు బహిర్గతం అవుతాయని భయంతో ఎక్కడ కూడా చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడ లేదు కేవలం ఏకవచనంతో మాట్లాడాలన్నా అపవాదుతో అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం వెనక మీ భయం ఆందోళన కనబడుతున్నదని అన్నారు. మీరు సస్పెండ్ చేసినంత మాత్రాన బిఆర్ఎస్ పార్టీ మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆపదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ గుండగాని దుర్గయ్య గాజుల యాదగిరి గోపగాని శ్రీను ఆంబోతు నరేష్ గుగులోతు ఈరోజు కొండగట్టుల వెంకటేష్ బొజ్జ సాయికిరణ్ మల్లేష్ మల్లికార్జున్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 13) పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య అన్నారు. ఈ సందర్భంగా గురువారం నాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీ అని, పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు వ్యతిరేకంగా మండల నాయకులపై అనుచిత వాక్యాలతో దాడులకు పాల్పడి క్రమశిక్షణను ఉల్లంఘించిన నాయకుడు జేరిపోతుల సంపత్ ని పార్టీ ఆదేశాను సారంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య యాదవ్ పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలియచేశారు. ఇప్పటినుండి అతనికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు అని, ఎంత పెద్ద సీనియర్ నాయకులు అయినా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే వారిని కూడా ఇలానే సస్పెండ్ చేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఆకుల బుచ్చిబాబు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి,మండల ఉపాధ్యక్షులు పంది శ్రీను, ఐఎన్టియుసి అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు,తోక అంజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు, జక్కలి నరేష్, కన్నెబోయిన లింగమల్లు, కొమ్ము నరేష్ , బొట్టు సురేష్, మండల గ్రామ శాఖ అధ్యక్షులు, మోహన్ రెడ్డి, దశరథ, శ్రీనివాస్, యాదగిరి, రామ్ రెడ్డి, కుమారస్వామి, లింగయ్య, లక్ష్మయ్య, ఎల్లయ్య, లింగయ్య, ఉపేందర్, మండల నాయకులు, అంజయ్య, రామ్మూర్తి, మదార్, మహేష్, సైదులు, మహేష్,భాష వెంకటేష్, శ్రీను, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 13) వాతావరణ మార్పు మరియు మానవ ఆరోగ్యంపై జాతీయ కార్యక్రమంలో భాగంగా నాగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై మండల స్థాయి అధికారుల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు ఉదయం 11 గంటల లోపు సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్ళాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు ,చిన్న పిల్లలు 60 సంవత్సరాల పైబడిన వారు, దీర్ఘకాలిక వ్యాదులతో బాధబడుతున్న వారు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వడదెబ్బ లక్షణాలు చెమట పట్టక పోవడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణకు పుట్టడం,మగతగా



ఉండడం, పిట్స్ రావడం, పాక్షికంగా అపస్మారక స్థితి లోకి వెళ్ళడం జరుగుతుంది అని తెలియచేశారు. తరుచుగా మంచినీళ్ల త్రాగడం, మజ్జిగ, నిమ్మ రసం, కొబ్బరి నీళ్లు, పల్ల రసాలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో బయటికీ వెళితే, కాళ్ళకు చెప్పులు ధరించడం,టోపి,గొడుగు,తేలిక పాటి తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,పోస్ట్ ఆఫీస్, ఫీల్డ్ అసిస్టెంట్లు, రేషన్ డీలర్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ బొమ్మాగాని హర్ష వర్ధన్, మండల అభివృద్ధి అధికారి కె మారయ్య,సిహెచ్ఓ మాలోతు బిచ్చు నాయక్, ఏవో కృష్ణ కాంత్,ఆర్ఐ జార్జి రెడ్డి,హెల్త్ ఎడ్యు కేటర్ విమలమ్మ, పిహెచ్ఎన్ఓ అరుణ కుమారి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ప్రమీల,సూపర్ వైజర్ రామచంద్ర, యాదగిరి, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వారాబంది విధానాన్ని రద్దు చేసి నిరంతరాయంగా ఎస్సారెస్పీ నీటిని రైతులకు అందించాలి

### మల్లెపాక సాయిబాబు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 13: పంట పొలాలకు నిరంతరాయంగా సాగు నీరు అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రధాన రహదారిపై బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెపాక సాయిబాబు మాట్లాడుతూ.... రైతులు వేసిన పంట నష్టపోకుండా ఉండాలంటే ఏప్రిల్ 15 వరకు నెల రోజుల వరకు నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలని కాపాడాలని,ఇప్పటి వరకు రైతులు పంటల మీద చాలావరకు పెట్టుబడి పెట్టి ఖర్చు చేశారని,వారాబంది విధానంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయకపోతే రైతులు భారీ స్థాయిలో నష్టపోతారని,కాంగ్రెస్ పార్టీ రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని,

రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదని, రుణమాఫి పూర్తి చేయలేదని, సన్న వడ్లకు బోనస్ ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. రైతులకు నీరందించకుంటే ఆమరణ నిరాహారా దీక్ష



చేయడానికి సిద్ధమేనని ప్రభుత్వానికి హెచ్చరించారు . ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు నాగరాజు, నర్సింహా రెడ్డి, గాజుల మహేందర్, కత్తుల నరేష్, సత్యనారాయణ, ఉప్పుల లింగయ్య, రఫీక్, యాదగిరి, సాయికృష్ణ, శ్రీనివాస్, సంక్రు నాయక్, లింగస్వామి, మహేష్, రమేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల బాయ్స్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో ప్రవేశం కొరకు ప్రకటన



నాగారం, నమస్తే హైదరాబాద్ :( మార్చి 13) తెలంగాణ రాష్ట్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకులంలో 6, 7, 8, మరియు 9వ తరగతిలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశ కొరకు అలాగే 2025-26 సంవత్సరానికి సంబంధించి 6,7,8 మరియు 9 తరగతులకు సంబంధించినటువంటి ప్రవేశం కొరకు విద్యార్థులు %ఎయిజ్ఎమ్ఘఎఅంంఅశీఅం.శీతీస్త్ర% వెబ్ సైట్ నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు ప్రారంభం 06.03.2025 నుండి 31.03.2025 వరకు అప్లై చేసుకోగలరని నాగారం, తిరుమలగిరి మహాత్మ జ్యోతిబా పూలే బాయ్స్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి సునీత ఒక ప్రకటనలో తెలియచేశారు.అందుకు సంబంధించి,విద్యార్థులు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్టడీ / బోనఫైడ్, ఆధార్ కార్డ్ మరియు ఫోటో మొదలైన వాటితోబీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఓ.సి విద్యార్థులు అప్లై చేసుకోగలరని తెలియచేశారు.అదేవిధంగా ప్రవేశ పరీక్ష తేదీ 20.04.2025 ఆదివారం నాడు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో పరీక్ష నిర్వహించబడును అని తెలియజేశారు.

## వరల్డ్ కిడ్నీ దినోత్సవ సందర్భంగా కేక్ మరియు పండ్లు పంచిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

ఘట్కేసర్ మార్చ్ 13 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పటల్లో వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో వరల్డ్ కిడ్నీ దినోత్సవం ఘట్కేసర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేసిన మేడ్చల్ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఆహారపు అలవాట్లు అన్ని రకాల కాలుష్యాల వల్ల మనుషులు అత్యంత ముఖ్యమైన మూత్రపిండాలు విఫలమవుతుండడం చూస్తుంటే మానవాళి మనుగడకు సవాలు కనబడుతున్నదని, మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెద్ద ఎత్తున పెరగడం ఆందోళనకరమని, బీపీ షుగర్ వంటి వ్యాధులు శరీరక శ్రమ చేసేవారు నిర్వహణ కొరకు ఇష్ట రీతిగా మందులు వాడటం వల్ల మూడు నాలుగు ఏళ్ల వ్యవధిలోనే మూత్రపిండాలు పూర్తిగా చెడిపోయే స్థితికి చేరుకుంటున్నాయని అన్నారు, సమస్య పట్ల అవగాహన




కలిగి ఉండి, ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పక టెస్ట్ చేసుకోవడం ఆరోగ్యకరమైన జీవన విధానం, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయడం వల్ల కొంత లో కొంత అరికట్ట వచ్చని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ, డాక్టర్ ప్రసాద్, డయాలసిస్ సెంటర్ డి ఈ ఓ హరి, టెక్నీషియన్స్ నూర్జహాన్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతరెడ్డి రాజగోపాల్ రెడ్డి




నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 13) ప్రతీ పల్లెకు మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతరెడ్డిరాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.15 లక్షలతో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు చొరవతో మంజూరైన సీసీ రోడ్లు, పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకుంటుందన్నారు. త్వరలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళా శక్తి , రేషన్ కార్డులను అందిస్తామని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కడియం ఇందిరాపరమేశ్వర్ సూర్యాపేట జిల్లాయూత్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ గౌడ్, పిన్నరెడ్డి సోమిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డే యాదగిరి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## హెూలీ సందర్భంగా ప్రజలు పాటించాల్సిన నియమాలు

ఘట్కేసర్ మార్చ్ 13 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, రాచకొండ కమిషనరేట్ ఆదేశానుసారం హెూలీ వేడుకలపై సూచనలు చేసిన పోలీసులు. బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడదు, బైకులపై, కార్లలో గుంపులుగా తిరిగి శాంతిభద్రులకు విఘాతం కలిగించకూడదు, మార్చి 14వ తేదీన మాంసపు దుకాణాలు బందు చేయాలని ఆదేశాలు జారీ చేయడమైనది. ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు.




## కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 13: తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ కుట్టుటకు తుంగతుర్తి నియోజకవర్గం కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని డిపిఎం ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఇంద్ర మహిళా శక్తి లో భాగంగా మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నది ఇట్టి పథకాలను మహిళల సద్వినియోగం చేసుకోవాలని అలాగే తీసుకున్న ప్రతి లోను సక్రమంగా చెల్లించి వడ్డీ మాఫీ సదుపాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాంబాబు సిసి రామయ్య సిఎఫ్ నర్సింగ్ నర్మదా తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఆరుగురు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## అసెంబ్లీలో జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా నాగారంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 13) అసెంబ్లీలో మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ కి నిరసనగా గురువారం నాగారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని అంబయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతుల పక్షాన అసెంబ్లీలో జగదీశ్ రెడ్డి మాట్లాడుతుంటే దానికి సమాధానం చెప్పలేక స్పీకర్ ని అడ్డంపెట్టుకుని అక్రమంగా సస్పెన్షన్ చేయడన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్కేలు పెన్నులు పంపిణీ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 13:
తుంగతుర్తి వాస్తవ్యులు కుమారి మాచర్ల మహాలక్ష్మి పుట్టినరోజును పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూర్ యందు పదవ తరగతి విద్యార్థులకు స్కేలు పెన్నులు పెన్సిల్ ఏరేజర్ శార్పనర్ మొదలగు పరికరాలను అందించారు. ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు మాచర్ల అనిల్ -అంజలి దంపతులు మరియు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎర్ర హరికిషన్ ఉపాధ్యాయులు సైదులు శివకుమార్ విజయలక్ష్మి రాజు శోభ రాణి కలమ్మ వెంకన్న శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి కన్నుమూత

జనగాం జిల్లా( నమస్తే హైదరాబాద్) :కొమ్మూరి ప్రతాపరెడ్డి మాతృమూర్తి సత్తమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు పార్థివదేహాన్ని సందర్శించి వారి అంతిమ యాత్రలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడి జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి కొమ్మూరి సత్తమ్మ మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామానికి చేరుకుని, వారి పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కొమ్మూరి సత్తమ్మ గారి మరణం ఎంతో బాధాకరం. వారి కుటుంబానికి, స్నేహితులకు భగవంతుడు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కుటుంబానికి మేము ఎల్లప్పుడూ అండగా ఉంటాము అన్నారు. ఈ కార్యక్రమంలో. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు కుమారస్వామి, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరాములు, సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మరణించిన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



# అభినందన సభ ప్రాంగణాన్ని పరిశీలించిన డిఎస్పి




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చి 13:
తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించే ఎస్సి ఎబిసిడి వర్గీకరణ మరియు బిసి కులగణన ను చేసినందుకు కృతజ్ఞతగా ఈనెల 16న జరగబోయే తుంగతుర్తి నియోజకవర్గ అభినందన సభ స్థలాన్ని గురువారం డిఎస్పి రవికుమార్ సీఐ డీ శ్రీను నాయక్ ఎస్ఐ రుద్ర క్రాంతి కుమార్ కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పెట్ల శంకర్, కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు, అందె పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మార్చ్ 13: తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థిని విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ కుట్టుటకు తుంగతుర్తి నియోజకవర్గం కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని డిపిఎం ఆంజనేయులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఇంద్ర మహిళా శక్తి లో భాగంగా మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెడుతున్నది ఇట్టి పథకాలను మహిళల సద్వినియోగం చేసుకోవాలని అలాగే తీసుకున్న ప్రతి లోను సక్రమంగా చెల్లించి వడ్డీ మాఫీ సదుపాయాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రాంబాబు సిసి రామయ్య సిఎఫ్ నర్సింగ్ నర్మదా తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఆరుగురు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు!

ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై అసెంబ్లీ స్పీకర్ సస్పెన్షన్ విధించడంతో బీఆర్ఎస్ పార్టీ నేతలు నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసనకు దిగారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, తెలంగాణ భవన్‌కు తరలించారు. ఈ క్రమంలో రేపు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. కాగా, ఈ రోజు సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. జగదీష్ రెడ్డి మాట్లాడుతుండగా.. సభా సంప్రదాయాలను పాటించడం లేదన్నారు స్పీకర్. దీంతో ఏ సంప్రదాయాలు పాటించడం లేదని జగదీష్ రెడ్డి తిరిగి ప్రశ్నించారు. అసలు స్పీకర్ స్థానాన్ని ప్రశ్నించడమే సంప్రదాయలకు విరుద్ధమన్నారు గడ్డం ప్రసాద్ కుమార్. ఈ వ్యాఖ్యలతో విభేదించిన జగదీష్ రెడ్డి.. స్పీకర్ కూడా సభ్యులందరితో సమానమే అని అన్నారు. సభ స్పీకర్ సొంతమేమి కాదన్నారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సభలో జరిగిన వివాదాన్ని ఢిల్లీలో ఉన్న సీఎంకు వివరించారు మంత్రి శ్రీధర్ బాబు. జగదీష్‌రెడ్డిపై చర్యలకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేయడంతో.. ఆ వ్యాఖ్యలను అఖిలపక్షం ముందు ఉంచాలని బీఆర్ఎస్ కోరింది. తప్పు అనిపిస్తే క్షమాపణ చెబుతామని చెప్పింది. మరోవైపు స్పీకర్ చాంబర్‌కి వెళ్లిన బీజేపీ ఎమ్మెల్యేలు 3 గంటలైనా సభ పున:ప్రారంభం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత సభ ప్రారంభమైన తర్వాత ఈ సెషన్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేశారు స్పీకర్.



# ఖబర్దార్ నన్నపనేని...నోరు అదుపులో పెట్టుకో

## నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు
## నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోం
## టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్



నమస్తే హైదరాబాద్ : :నన్నపునేని నరేందర్ నోరు అదుపులో పెట్టుకో.. ఖబర్దార్ అంటూ టీపీసీసీ గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి రథసారథిగా కాంగ్రెస్ పార్టీకి ఆణిముత్యంలా వెలుగొందుతున్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి నన్నపనేని నరేందర్ కు లేదని,నన్నపనేని నరేందర్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు. నన్నపనేని నరేందర్ స్థాయి కార్పొరేటర్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అన్న విషయం గ్రహించాలని ఎద్దేవా చేశారు.ఫామ్ హౌస్ అధినేత కేసీఆర్ కు బానిసలాగా ఉంటూ ఎదిగిన నన్నపనేని నరేందర్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని,నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా చేసిన అనుభవం అంత కాదు నీ రాజకీయ జీవితం అనేది గుర్తుంచుకొని మాట్లాడితే మంచిదని లేదంటే మరోసారి నాయిని రాజేందర్ రెడ్డిని విమర్శిస్తే జిల్లా ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని వెంకట రమేష్ గౌడ్ అన్నారు.

# అజంజాహి మిల్ కార్మిక భవనం కూల్చివేత పై విచారణ ప్రారంభించిన జాతీయ ఎస్సీ కమిషన్



నమస్తే హైదరాబాద్ : :అజంజాహి మిల్ కార్మిక భవన కబ్జాపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆదేశానుసారం వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం విచారణ మొదలైంది. గతంలో జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ వడ్డేపల్లి రామచందర్ వరంగల్ నగరంలో పర్యటించిన సమయంలో బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన విషయం తెలిసిందే.స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ విచారణ చేయాలంటూ కలెక్టర్ ను ఆదేశించిన నేపథ్యంలో వరంగల్ తహసిల్దార్ ఎండి ఇక్బాల్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది.విచారణకు వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్,అజంజాహి కార్మిక నాయకులు తహసిల్దార్ ఎదుట హాజరై కార్మిక భవనానికి సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించారు.అనేకమంది దళిత కార్మికులు, కార్మిక భవన పరిరక్షణ సమితి నాయకులంతా కలిసి వరంగల్ తహసిల్దార్ అడిగిన సమాచారంతో పాటు కార్మిక భవనం యొక్క ఆధారాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత కార్మికులు వారికి జరిగిన అన్యాయాన్ని వివరించి తమకు తగిన న్యాయం చేయాలని వరంగల్ తహసిల్దార్ ద్వారా జాతీయ ఎస్సీ కమిషన్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ 75 సంవత్సరాలు కార్మికుల సమావేశాలు సభలకు వేదికైన అజంజాహి కార్మిక భవనాన్ని తప్పుడు పత్రాలతో కబ్జా చేసి భవనాన్ని కూల్చడాన్ని ఖండించారు.తప్పుడు పత్రాలతో కబ్జా చేసిన నరేష్ రెడ్డి భవనాన్ని కూల్చిన నమఃశివాయ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ ను కలిసిన వారిలో ఐఎఫ్టియు వరంగల్ జిల్లా కన్వీనర్ గంగుల దయాకర్,కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ కొనతం కృష్ణ,చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మణ్,అజంజాహి మిల్ కార్మికుడు కన్వీనర్ అకెనా వెంకటేశ్వర్లు,బీజేపీ నేత సముద్రాల పరమేశ్వర్,బాకం హరిశంకర్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్, బదిలీ కార్మిక సంఘం యూనియన్ ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి యశోద,బాస్కుల హరినారాయణ, గుత్తికొండ రవి,పల్లకొండ సుధాకర్,కొంపెల్లి ప్రవీణ్, ఆరోగ్యం,కొమ్ముల సందీప్,కంచర్ల విజయ్,తగరం బాబు,నలిగంటి నర్సింగం,జిలకర వీరస్వామి, దళిత,కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# బడ్జెట్ సందర్భంగా రూపాయి సింబల్ మార్చిన తమిళనాడు ప్రభుత్వం! తెరపైకి కొత్త వివాదం..

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను తమిళనాడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఈ సందర్భంగా రూపాయి చిహ్నాన్ని(?) మార్చడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. రూపాయి గుర్తు (?) స్థానంలో %=ూ%. అని వాడారు. దీంతో తమిళనాడులో హిందీ వ్యతిరేక విధానానికి సంబంధించిన వివాదం తారాస్థాయికి చేరుకుంది. కేంద్ర ప్రభుత్వం తమపై బలవంతంగా హిందీని రుద్దుతోందని, కేంద్ర ప్రభుత్వం మూడవ భాష నేర్చుకోవడానికి అనుమతించకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని స్టాలిన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ పరిస్థితిలో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి తమిళనాడు ప్రభుత్వ బడ్జెట్‌ను రేపు(మార్చి 14, 2025) శాసనసభలో ప్రవేశపెట్టనుంది. ఆర్థిక మంత్రి తంగం తెన్నరసు ఉదయం 10 గంటలకు బడ్జెట్‌పై ప్రసంగిస్తారు.ఈ టైమ్లో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తన సోషల్ మీడియా పేజీలో బడ్జెట్ సంబంధిత వీడియోను పోస్ట్ చేశారు. తమిళనాడు ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి “ప్రతి ఒక్కరికీ ప్రతిదీ” అనే శీర్షికతో బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు, ఇది తమిళనాడు విస్తృత అభివృద్ధిని సూచిస్తుందని, సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. దాని పక్కనే రూపాయికి తమిళ భాషా కోడ్, సాధారణ భారత రూపాయి చిహ్నం (?) మాత్రమే ఉంటుంది. కానీ ఇప్పుడు ఈ సింబల్ స్థానంలో తమిళంలో ఆర్ఎస్ అని పెట్టారు. దీంతో ఇది హిందీ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా చేశారని తెలుస్తోంది. అయితే తమిళనాడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తమిళనాడు రాజకీయ రంగంలో హిందీని వ్యతిరేకిండచం అనేది చాలా కాలంగా ఉంది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. తమిళ భాషను కాపాడుకోవడానికి భారత రూపాయి చిహ్నాన్ని మార్చడం సహేతుకమైన చర్య అని కొందరు ముఖ్యమంత్రిని ప్రశంసించారు. ఇదిలా ఉండగా, జాతీయ చిహ్నాలను తక్కువ చేయడం దేశాన్నే అవమానించడమేనని కొందరు సోషల్ మీడియాలో వ్యతిరేకిస్తున్నారు. తమిళనాడులో ఇప్పటికే భాషా సమస్య కొనసాగుతున్న తరుణంలో, రూపాయి గుర్తును మార్చి బడ్జెట్ స్టాంపును విడుదల చేయాలనే ప్రభుత్వం నిర్ణయం వివాదానికి దారితీసింది. అయితే, మార్చి 14, 2025న సమర్పించనున్న బడ్జెట్ సందర్భంగా దీనికి వివరణ ఇవ్వనున్నారని సమాచారం. మరి చూడాలి సింబల్ మార్పుపై తమిళనాడు ఆర్థిక మంత్రి ఏం చెబుతారో.

# పతంజలి యూనివర్సిటీ అందించే కోర్సుల ఫుల్ లిస్ట్ ఇదే..

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో యోగా గురువు స్వామి రాందేవ్ పతంజలి యోగా పీఠం ఆధ్వర్యంలో.. పతంజలి యూనివర్సిటీ స్థాపించిన సంగతి తెలిసిందే. గత ఏడాది యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (%చీూూజ%) ఈ యూనివర్సిటీకి %ూ%ం గ్రేడ్ ఇచ్చింది. పతంజలి యూనివర్సిటీ ఛాన్సలర్‌గా స్వామి రామ్‌దేవ్ కొనసాగుతున్నారు. అయితే 2025-26 విద్యాసంవత్సరానికి పతంజలి యూనివర్సిటీలో ఏయే కోర్సులు ఉంటాయి? ఇందులో ప్రవేశ ప్రక్రియ ఏమిటి? వంటి వివరాలు మీకోసం.. పతంజలి యోగా పీఠం.. పతంజలి యూనివర్సిటీతోపాటు ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేద కళాశాల వంటి సంస్థలను కూడా స్థాపించింది. వీటిల్లో సాంప్రదాయ భారతీయ జ్ఞాన వ్యవస్థలను, ముఖ్యంగా ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడంపై కోర్సులు నిర్వహిస్తున్నాయి. అందుకే ఈ యూనివర్సిటీలో యోగా, ఆయుర్వేదం, ఇతర సాంప్రదాయ అంశాలపై దృష్టి సారించే వివిధ కోర్సులను అందిస్తుంది. ఇక ఆచార్య బాలకృష్ణ ఆయుర్వేద కళాశాలలో ఆయుర్వేద వైద్యానికి సంబంధించిన కోర్సులు నిర్వహిస్తున్నారు.

# రసాయనాలు లేని సహజ రంగులతో హెూలీ జరుపుకోవాలి

- అంగన్వాడీ పిల్లలతో హెూలీ వేడుకలు జరుపుకోవడం సంతోషకరం
- కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** :ప్రతి ఒక్కరూ రసాయనాలు లేని సహజ హెర్బల్ రంగులతో హెూలీ ఆడుకోవాలని,గుడ్లను విసరడం,ఇతర ద్రవాలు విసరడం చేయవద్దని,రసాయనాలు కలిగిన రంగులు ఉపయోగిస్తే చర్మ వ్యాధులు వస్తాయని ఒక్కొక్కసారి రంగులు కళ్లలోపడి కళ్లు పోయే ప్రమాదం ఉంటుందని జాగ్రత్తలు తీసుకుంటే పండుగ సంబరంగా ఉంటుందని,అందరూ ఆరోగ్య కరమైన పండుగ జరుపుకోవాలని,అందరికి డాక్టర్ అనితా రెడ్డి హెూళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు హెూలీ వేడుకల్లో అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్,కాకతీయ విశ్వ విద్యాలయం పాలకమండలి సభ్యులు,సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ విజిలెన్స్ మెంబర్,వరల్డ్ వైజ్ కన్జుమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ నేషనల్ వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంగన్వాడీ టీచర్,పిల్లలు,తల్లులు,సిబ్బందితో కలిసి రసాయనాలు లేని సహజ రంగులతో ఒకరికొకరు రంగులు పూసుకొని,హెూళి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ హెూళి పండుగ పిల్లలకు ఎంతో ఇష్టమని,కుల,మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ అని ఇలా అంగన్వాడీ సెంటర్ చిన్నారుల తో జరుపుకోవడం సంతోషంగా ఉందని, అంగన్వాడీ సెంటర్ లో పిల్లలకు అన్ని పండుగల గురించి తెలియజేస్తూ చక్కగా అన్ని అర్థం అయ్యేలా పండుగ ప్రాముఖ్యత చెబుతూ నేర్పుతున్న టీచర్ విజయ,సిబ్బందిని, అభినందించారు.అనంతరం అంగన్వాడీ సెంటర్ పని తీరు,పిల్లలకు పెడుతున్న భోజన వివరాలు, సెంటర్ లో పిల్లలకు కల్పిస్తున్న సౌకర్యాలు, నేర్పిస్తున్న బోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో హెల్పర్ అనిత, సిబ్బంది,అంగన్వాడీ సెంటర్ పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల ప్రభంజనం

## 16 మందికి 16మంది విద్యార్థుల ఉత్తీర్ణత



**నమస్తే హైదరాబాద్ :** ఇటీవల నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కాకతీయ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని నిరూపించారు కాకతీయ స్కూల్ విద్యార్థులు. ఇటీవల జరిగిన 5 వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల్లో 16 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొడిశాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఘనత సాధించటానికి ఉపాధ్యాయుల కృషి చాలా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అన్ని విధాల సహకరించారని తెలిపారు.గతంలో కూడా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కాకతీయ స్కూల్ కి దక్కుతుందని తెలిపారు.

# రాజీవ్ యువ వికాస పథకంతో యువతకు స్వయం ఉపాధి

- డిఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 19 న సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం
- స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చారిత్రాత్మకం
- డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి



**నమస్తే హైదరాబాద్ :** :యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మార్చి 15 నుండి రాజీవ్ యువ వికాస పథకానికి శ్రీకారం చుట్టనుందని,ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ యువతకు మూడు లక్షల వరకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తద్వారా వారికి ఆర్థిక స్వావలంభన చేకూరుతుందని డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాజీవ్ యువ వికాస పథకం,స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం పట్ల ఈనెల 19న వర్ధన్నపేట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ల చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞత సభ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఈనెల 15 న ఆవిష్కరించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో డిఎన్ఎస్ఎస్ నాయకులు చల్లా మిథున్,మునిగాల అరుణ్, కుమార్,కొండేటి రామచంద్ర,వేణు,చినపెల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్ హాస్యాస్పదం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**నమస్తే హైదరాబాద్ :** :మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై కామెంట్స్ చేయడం హాస్యాస్పదమని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.గురువారం నియోజకవర్గ కేంద్రంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది.అందులో ఎర్రబెల్లి దయాకర్ రావు మీరు ఐదు సంవత్సరాలు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పని చేశారు, అప్పుడు మీరు గ్రామ పంచాయతీలకు అందులో అప్పుడున్న సర్పంచులకు సకాలంలో బిల్లులు చెల్లించక పోయే సరికి అప్పటి సర్పంచులు, ఎంపీటీసీలు,జడ్పీటీసీలు,ఎంపీపీలు బంగారం కుదువపెట్టి వడ్డీ వ్యాపారస్తుల వద్ద నుండి అధిక వడ్డీలకు అప్పులు చేసి వారు పనులు చేశారని వారు చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోయే సరికి బంగారం విడిపించలేని పరిస్థితి,వడ్డీలు కట్టలేక అసలు మిత్తి కలిపి భారంగా మారి సదర్ సర్పంచులు ఎవరైతే ఉన్నారో వారు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు.అప్పటి సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దౌర్భాగ్యమైన పరిస్థితి దాపురించడానికి కారకులు బిఆర్ఎస్ పార్టీ కాదా అని దయాకర్ రావును ప్రశ్నించారు.వారి ఉసురు మీ నాయకుడు కేసీఆర్ కు,మీకు తగులుతుందని, వారి ఉసురు పోసుకుంది మీరు కాదా...? ఇప్పుడు మాజీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు.కనీసం గ్రామ పంచాయితీలు ఏకగ్రీవం అయిన వాటికి ప్రోత్సాహకంగా ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ 25 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి 25 పైసలు ఇచ్చిన పాపానపోలేదని గుర్తు చేశారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో అప్పటి సర్పంచులు చేసిన పనులకు సంబంధించిన బిల్లులేవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన బిల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 691 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. గ్రామపంచాయితీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని కేసిఆర్ ప్రభుత్వంలో కార్మికులు రెండు నెలలు నిరాహార దీక్షలు చేసినా కనికరించలేదు మీరు (దయాకర్ రావు),మీ కేసిఆర్.కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సర్కార్ ఏ ఉద్యోగికి అయిన ప్రతి నెల1నుండి 5 వ తేదీ లోగా వేతనాలు ఇస్తున్నారు, 2014 లో రాష్ట్రం ఏర్పడినపుడు 16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్ ఉంటే కేసిఆర్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 7 లక్షల కోట్లు అప్పులు చేసిపోతే,రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతి నెల 7 వేల కోట్ల వడ్డీలు కడుతూ క్రమ పద్ధతిలో రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.నేడు బడ్జెట్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం 6000 వేల కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందని, 55 ఇంటిగ్రేటెడ్ గురుకులాలకు 11 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.అంటే రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో సుపరిపాలనను అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనుగడ కోసం మాట్లాడే మాటలు ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తుడుచుక పెట్టుకపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.

# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య



**నమస్తే హైదరాబాద్ :** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య డిమాండ్ చేశారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల చెన్నయ్య యాదవ్ మాట్లాడుతూ మార్చి 15వ తేదీ నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు మహనీయుల జయంతి సందర్భంగా ఈ ఈ మాసాన్ని మహనీయుల పవిత్ర మాసంగా చేపట్టి ప్రభుత్వం ప్రజలు వివిధ పార్టీల నాయకులు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు.మార్చి 15వ తేదీన బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతితో ప్రారంభమై ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతితో ఈ మాసం ముగుస్తుందని,మార్చి 15వ తేదీన కాన్షిరామ్ జయంతి ఏప్రిల్ 5వ తేదీన బాపు జగ్జీవన్ రావు జయంతి,ఏప్రిల్ 11వ తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి,ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద,భాస్కర్,రాజు,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## 3వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రిలే నిరాహార దీక్షలు

## ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ

నమస్తే హైదరాబాద్ : :సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ కోరారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన మూడో రోజు కొనసాగాయి. ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఎస్సీల వర్గీకరణ చేసిన తర్వాతనే ప్రస్తుతం ప్రకటించిన ఉద్యోగాలను ఎస్సీల వర్గీకరణ అమలైన తర్వాతనే ఈ ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గజవెల్లి ప్రభాకర్ చిందు,ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు చాడ కర్ణాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వల్లందాస్ లక్ష్మణ్ మాదిగ,ముత్యాల సులేందర్ మాదిగ,కట్రాల గ్రామ అధ్యక్షులు
ఎడ్ల విష్ణు మాదిగ,ఎమ్మార్పీఎస్ దమ్మన్నపేట గ్రామ అధ్యక్షులు ఎర్ర రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుంటాల సారయ్య మాదిగ, పసునూరి కృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచల క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే చల్లా దంపతులు



నమస్తే హైదరాబాద్ : తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో అగ్ని లింగ రూపంలో అవతరించిన పరమేశ్వరుడిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జ్యోతి దంపతులు దర్శించుకున్నారు. మొదటగా గిరి ప్రదక్షణ చేసి అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పంచభూతలింగ క్షేత్రాలలో ఒకటిగా అరుణాచలంలో అగ్నిలింగ రూపంలో వెలసిన ఆ పరమేశ్వరుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆ పరమశివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# తమిళనాట తాడోపేడో.. తోడూనీడగా తెలంగాణ.. దక్షిణాన ఆగని పునర్విభజన రగడ!

దక్షిణాదిన డబుల్ షూటర్‌గా కొత్త గెటప్‌లో కనిపిస్తున్నారు సీఎం స్టాలిన్. ఈ ట్రబుల్ నా ఒక్కడిది కాదు.. మనందరిదీ. నాతో కలసి రండి పోరాడతాం.. అంటూ సదరన్ స్టేట్స్ వైపు చెయ్యి చాచారు. ఒకచేత్తో హిందీ పెత్తనంపై పోరాడుతూనే మరో చేత్తో డీలిమిటేషన్‌ను అడ్డుకోవాలన్నది స్టాలిన్ ప్రయత్నం. నియోజకవర్గాల పునర్విభజన అంటూ జరిగితే మోస్ట్ ఎఫెక్టెడ్ స్టేట్స్ మనమే.. అంటున్న స్టాలిన్‌కి కోరస్ ఇచ్చేదెవరు..? ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుంచి వస్తున్న రియాక్షన్స్ ఏంటి..?ఎనిమిదేళ్ల కిందట.. చెన్నయ్ మెరీనా తీరం జనసంద్రంగా మారిన సందర్భం. ఆత్మగౌరవం కోసం లక్షలాదిమంది తమిళులు రోడ్డెక్కి కేంద్రంతో చేసిన పోరాటం. తమ సంప్రదాయ సాహకక్రీడ జల్లికట్టును నిషేధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తిరగరాయించుకున్న ఘట్టం. మా దాకా వస్తే అంతే.. ప్రభుత్వమూ ప్రజలూ ఒక్కటౌతాం.. కలిసి కొట్లాడాం.. చావో రేవో తేల్చుకుంటాం. మా భాష మీద, మా కల్చర్ మీద, మా ప్రాంతం మీద పెత్తనానికొస్తే పాతరేస్తాం.. ఇదీ తమిళనాట ఎప్పుడూ కనిపించే ఫైటింగ్ స్పిరిట్. ద్రవిడగడ్డ మీద ఇప్పుడు మళ్లీ ఒక ఉద్యమం మొదలైనట్టుంది. ఎస్.. డీలిమిటేషన్.. తమిళనాట డూ ఆర్ డై సిట్యువేషన్‌గా మారింది. ఇది దక్షిణాది మొత్తానికీ పాకుతుందా..?

హిందీ ఇంపోజిషన్‌తో తమిళనాడుపై కేంద్రం కర్రపెత్తనం.. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే ద్రోహం.. ఈ రెండూ మా గుండెల్ని మండిస్తున్నాయ్%ొ% న్యాయం కావాలి.. అన్యాయాన్ని ఎదిరించాలి.. అంటూ కలిసొచ్చే పార్టీల్ని వెంటేసుకుని వెళ్లి మోదీ సర్కార్‌పై యుద్ధం చేయాలన్నది స్టాలిన్ ఎత్తుగడ. మార్చి 5న తమిళనాడులో అఖిలపక్షం నిర్వహించి డీలిమిటేషన్‌ను నేషనల్ టాపిక్‌గా మార్చేశారు. దాదాపుగా ప్రాంతీయ పార్టీలన్నీ స్టాలిన్‌కు మద్దతు తెలపడంతో.. వాట్ నెక్స్ట్ అంటూ మరో అడుగు ముందుకేశారు. ఈ నెల 22న చెన్నైలో సమావేశం ఔదామంటూ దక్షిణాది రాష్ట్రాల సీఎంలకు, పార్టీల అధినేతలకు లేఖలు రాసి ఢిల్లీలో టెంపరేచర్లు పెంచేశారు. 2026లోనే డీలిమిటేషన్ జరిగితే జనాభా పెరగని సౌత్ రాష్ట్రాలకు భారీ నష్టం తప్పదు.. సౌత్‌లో ఇప్పుడున్న 134 సీట్లు 108కి తగ్గే ప్రమాదం ఉంది.. ఇదే జరిగితే అసలు సౌత్‌తో పనేలేకుండా.. కేవలం ఉత్తరాది సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటవుతుంది.. ఆవిధంగా దక్షిణాది రాష్ట్రాలు నామ్‌కేవాస్తేగా మారిపోతాయి.. జరగబోయే ఈ అనర్థాన్ని నివారించాలి అంటూ.. స్టాలిన్ రాసిన ఓపెన్ లెటర్ ఢిల్లీ దాకా మంటల్ని రాజేసింది. నాటోన్లీ దక్షిణాది.. ఉత్తరాదిలోని బీజేపీ వ్యతిరేక పార్టీలకు సైతం కన్నుగీటారు స్టాలిన్. ఒడిశా, వెస్ట్‌బెంగాల్, పంజాబ్ రాష్ట్రాల్లోని పార్టీలను ఆహ్వానించి.. డీలిమిటేషన్ తీరుకు వ్యతిరేకంగా జేఏసీ ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు. ఇప్పటికే డీలిమిటేషన్‌పై డీఎంకే వైఖరి పార్లమెంటులో చర్చనీయాంశంగా మారింది.

ఉభయసభల్లోనూ చర్చకు పట్టుబట్టి ఎన్‌డీఏతో పోరు షురూ చేశారు డీఎంకే ఎంపీలు. డీలిమిటేషన్ విషయంలో తమ చిత్తశుద్ధిని ప్రశ్నించిన కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై నిప్పులు చెరిగారు. పార్లమెంటు లాబీల్లో సైతం ప్లకార్డులతో హల్‌చల్ చేసింది డీఎంకే పార్టీ. సో.. ఈనెల 22న చెన్నైలో జరిగే సౌతిండియన్ ఆల్ పార్టీ మీటింగ్‌ని చాలా సీరియస్‌గా తీసుకుంది తమిళ సర్కార్. ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల్ని, ప్రాంతీయ పార్టీల అధినేతల్ని నేరుగా కలిసి ఇన్విటేషన్లిస్తున్నారు డీఎంకే నేతలు. ఇప్పుడు తెలంగాణ వంతొచ్చింది. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు డీఎంకే ప్రతినిధులు. ఆల్‌పార్టీ మీటింగ్‌కు రావాలని, డీలిమిటేషన్‌తో జరిగే పర్యవసానాలపై చర్చించాలని కోరారు మంత్రి కేఎన్ నెహ్రూ, ఎంపీ కనిమొళి. దక్షిణాది రాష్ట్రాల్లో ఓటమిని జీర్ణించుకోలేక ప్రతీకారం తీర్చుకోవాలని బీజేపీ భావిస్తోందని, కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొడతామని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకొని తాను చెన్నై సమావేశానికి హాజరవుతానని మాటిచ్చారు.. చెప్పారు సీఎ రేవంత్‌రెడ్డి.

తమిళనాట డీఎంకేకి కాంగ్రెస్ పార్టీ సంప్రదాయక మిత్రపక్షం. దశాబ్దాల తరబడి కలిసి పోటీచేసిన ఆర్గానిక్ బంధం వీళ్లది. పైగా.. కర్నాటక, తెలంగాణ రెండు దక్షిణాది రాష్ట్రాల్లో పవర్లో ఉంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికే డీలిమిటేషన్‌పై కేంద్రాన్ని సూత్రప్రాయంగా ప్రశ్నిస్తూ వస్తున్న హస్తం పార్టీని ప్రసన్నం చేసుకుంటే.. తాము తలపెట్టిన దక్షిణాది ఆల్‌పార్టీ మీటింగ్ సూపర్‌సక్సెస్ ఔతుందన్నది స్టాలిన్ ఆశ. మరి.. తెలంగాణ సీఎం వైఖరి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది డీఎంకే. మరి.. రేవంత్‌రెడ్డి ఎలా ముందుకు వెళతారు.. తెలంగాణలో మిగతా పార్టీల మనోభావాల్ని లెక్కలోకి తీసుకుంటారా..? స్టాలిన్‌తో కరచాలనం చేస్తారా%ొ% 22న చెన్నైలో ఏం జరగబోతోంది..?

కేంద్రం దగ్గర పెండింగ్‌లో ఉన్న తెలంగాణ డిమాండ్లపై సమీక్షిద్దాం రండి అని ఇటీవలే అఖిలపక్షం ప్లాన్ చేసింది తెలంగాణ ప్రభుత్వం. కానీ.. రకరకాల రాజకీయ, రాజకీయేతర కారణాలు చూపుతూ, పిలుపులే సరిగ్గా లేవంటూ రెండు ప్రధాన పార్టీలు దుమ్మా కొట్టేశాయి. మజ్లిస్ నుంచి అసదుద్దీన్ తప్పిస్తే.. విపక్ష ఎంపీ ఒక్కరూ హాజరు కాలేదు. సర్లే.. మళ్లీ కలుద్దాం అంటూ మమ అనిపించారు డిప్యూటీ సీఎం భట్టి. ఇప్పుడు మళ్లీ అటువంటిదే మరో అఖిలపక్షం. సబ్జెక్ట్ మాత్రం మారింది. డీలిమిటేషన్‌పై జరిగే నష్టంపై చర్చ.

డీ ఫర్ దక్షిణం. దక్షిణాది రాష్ట్రాలను లిమిట్‌లో పెట్టడానికి బీజేపీ పన్నిన పన్నాగమే డీలిమిటేషన్. సీఎం రేవంత్ చెప్పిన తాత్పర్యమిది. బీజేపీకి హార్డ్‌కోర్ వ్యతిరేక పార్టీగా కాంగ్రెస్ నుంచి ఇంతకంటే భిన్నమైన రియాక్షన్‌నైతే ఆశించడానికి లేదు. మిగతా దక్షిణాది రాష్ట్రాల్లో సరే.. తెలంగాణలో డీలిమిటేషన్‌తో జరిగే నష్టం ఎంత? ఎన్ని సీట్లు తగ్గుతాయి.. పార్లమెంటులో ఉనికి ఎంతమేరకు సన్నగిల్లుతుంది.. అనేది తాజా చర్చ. ఈ కన్‌ఫ్యూజన్‌కి పొలిటికల్ కన్‌క్లూజన్ ఇవ్వడానికే అఖిలపక్షాన్ని ప్లాన్ చేసింది రేవంత్ సర్కార్. ఆల్‌పార్టీ మీటింగ్‌కి హాజరవ్వడమే కాదు.. తమతమ విధానాల్ని చెప్పుకోవాల్సిన కంపల్సరీ సిట్యువేషన్‌లో పడ్డాయి అపోజిషన్ పార్టీలు.

తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వైఖరి కూడా డీలిమిటేషన్ అంశంలో చాలా కీలకం. ఢిల్లీలో రేవంత్‌ని కలిసిన డీఎంకే టీమ్.. సాయంత్రం హైదరాబాద్‌లో కేటీఆర్‌తో భేటీ ఐంది. 22న చెన్నైలో జరిగే సమావేశానికి రావాలని ఆహ్వానించింది. నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తే.. ఆయా రాష్ట్రాలు అందిస్తున్న ఆర్థిక భాగస్వామ్యానికి అనుగుణంగా ముందుకెళ్లాలని మొదటినుంచీ చెబుతూ వస్తోంది బీఆర్ఎస్. కుటుంబ నియంత్రణను ఒక ఉద్యమంగా భావించి.. దేశ ప్రయోజనాలకు పాటుపడ్డ దక్షిణాది రాష్ట్రాలను శిక్షించడం తగునా అంటూ బీజేపీని నిలదీశారు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. సో.. దక్షిణాది రాష్ట్రాలకు ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేయొద్దన్న స్టాలిన్ వ్యాఖ్యలకు మద్దతు ప్రకటించింది గులాబీ పార్టీ. కానీ.. లోకల్‌లో రేవంత్ ఆల్‌పార్టీ మీటింగ్ కంటే చెన్నైలో స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్ మీదే ఎక్కువగా ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్.

డీలిమిటేషన్ విషయంలో బీజేపీ వైఖరి ఇంతకంటే స్పష్టంగా ఉంది. డీలిమిటేషన్ అనేది అసలు చర్చనీయాంశమే కాదు.. అఖిలపక్షం పేరుతో అనవసర రాద్ధాంతం ఎందుకు అని ప్రశ్నిస్తోంది కమలం పార్టీ. 2026 తర్వాత పార్లమెంటులో మూడింట రెండొంతుల మెజారిటీతో రాజ్యాంగ సవరణ జరిగిన తర్వాత.. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది.. అనేది బీజేపీ ఇస్తున్న భరోసా. కొన్ని విచ్ఛిన్న శక్తుల కుట్రల్ని సహించబోమని హెచ్చరిస్తోంది కూడా.

# ఘనంగా కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు





నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పోచం మైదాన్ జంక్షన్ లో వద్దిరాజు రవిచంద్ర యువసేన,జాగృతి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కవిత చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సుమారు 300 మందికి ఆలు బిర్యాని పంపిణీ చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ చే కేక్ కట్ చేపించి వృద్ధులు వికలాంగులు బాటసారులకి,ఆటో డ్రైవర్లకు, మున్సిపల్ వర్కర్లకి ఆలు బిర్యాని,కేక్ పంచారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు రాణి, సందీప్,నాగపూరి రమేష్,బబ్లు,సిరిమల్ల కిరణ్, సామల అజయ్ కుమార్,పసునూటి సుమన్ కుమార్,శ్రీనివాస్,రాజు మాజ్,రబ్బానీ,సుకేష్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేకే ఎమ్మెల్యే అక్కసు..

హైదరాబాద్: ప్రజల్లో తనపై వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన అనుచరులతో నాపై అసత్య ప్రచారాలు చేసి తన అక్కసు వెళ్లగక్కుతున్నారని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డివిమర్శించారు. నామ మాత్రపు సమాచారమిచ్చి తాను లేకుండా డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడాన్ని విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధిలో భాగంగా అధికారులతో తాను కొట్లాడి తెచ్చిన రూ. 1.58కోట్ల నిధుల్లో భాగమే ఎమ్మెల్యే రూ. 71లక్షలతో శంకుస్థాపన చేసిన పనులని, ఆ కార్యక్రమానికి వస్తే మంచిపేరు వస్తుందనే అక్కసుతో తనకు నామ మాత్రపు సమాచారమిచ్చారని ఆరోపించారు. తన కృషితో పాటు ఎంపీ ఈటల రాజేందర్ చొరవతోనే మన్సూరాబాద్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ఇందులో ఎమ్మెల్యేది నామ మాత్రపు పాత్రేనని ఆరోపించారు.

# సినిమా



## 30 ఏళ్లకు పైగా సినీ కెరీర్.. రాజకీయ నేత.. కనీసం సొంత కారు లేని రాములమ్మ..

సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టిన విజయశాంతి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సమయంలో విజయశాంతి దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. కోట్లు ఆస్తులున్న విజయశాంతికి సొంత కారు లేదని డాక్యుమెంటేషన్‌లో పేర్కొండడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఎందుకంటే స్టార్ యాక్టర్స్ అంటే లగ్జరీ కార్లు గుర్తుకొస్తాయి. మరి స్టార్ హీరోయిన్ గా దాదాపు 30 ఏళ్ళు సినీ కెరీర్ లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న విజయశాంతి లేడీ అమితాబ్ గా, లేడీ సూపర్ స్టార్ గా ఖ్యాతిగాంచారు. సినీ కెరీర్ పీక్ స్టేజ్ లో ఉండగానే రాజకీయాల్లో అడుగు పెట్టి.. తెలంగాణ తల్లి అనే పార్టీని స్థాపించి తర్వాత తన పార్టీని బిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసింది. బీజేపీ, బీఆర్ఎస్ లో పని చేసిన విజయశాంతి 2023 ఎన్నికల వేళ కాంగ్రెస్ గూటికి చేరింది. ఇప్పుడు చివరి నిమిషంలో ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్నారు.సినీ నటి, నిర్మాత, రాజకీయ నాయకురాలు అయిన విజయశాంతి 30 సంవత్సరాల సినీ కెరీర్ లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో సుమారు 180 సినిమాల్లో నటించారు. కర్తవ్యం సినిమాలో విజయశాంతి నటనకు గానూ జాతీయ సినిమా ఉత్తమ నటి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సీనియ నటి , రాజకీయ నేత దగ్గర కనీసం కారు కూడా లేదని తెలిసి ఆశ్చర్యపోతున్నారు. విజయశాంతి , శ్రీనివాస్ ప్రసాద్ దంపతుల దగ్గర ఉన్న మొత్తం స్థిరాస్తుల విలువ రూ. 115 కోట్లు. స్థిరచరాస్తుల విలువ ఎంత అంటే హైదరాబాద్, చెన్నై లో ఉన్న భూముల గురించి తెలుపుతూ.. విజయశాంతి పేరు మీద 67.5 కోట్ల విలువ చేసే భూములున్నాని.. తన శ్రీనివాస్ ప్రసాద్ పేరు మీద రూ. 45 కోట్లు విలువ చేసే భూములు ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాదు ఈ లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పేరు మీద బ్యాంక్‌లో కోటి రూపాయలు డిపాజిట్ ఉన్నట్లు 2 కిలోల బంగారు నగలు ఉన్నాయని.. వాటి విలువ సుమారు కోటీ 98 లక్షలు ఉంటుందని వెల్లడించారు. తన దగ్గర నగదు 5 లక్షల 92 వేలు ఉన్నాయని.. తన శ్రీనివాస్ ప్రసాద్ దగ్గర 30 వేల నగదు ఉన్నాయని పేర్కొన్నారు.



## వాల్‌నట్స్ తింటే ఆరోగ్యానికి ఎంత మేలో తెలుసా..?



వాల్‌నట్స్ అనేవి శరీరానికి పోషకాలు అందించే అత్యంత ఆరోగ్యకరమైన గింజలు. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.అధిక బరువువాల్‌నట్స్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇవి తిన్నప్పుడు పొట్ట నిండినట్లుగా అనిపిస్తుంది. ఆకలి కాకుండా కంట్రోల్ చేస్తాయి. దీని వల్ల ఎక్కువ తినకుండా ఉండడం సాధ్యమవుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఇలా వాల్‌నట్స్ తినడం వల్ల బరువు తగ్గేందుకు సహాయపడుతుంది.

మధుమేహంవాల్‌నట్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు బాగా నియంత్రించబడతాయి. మధుమేహంతో బాధపడుతున్నవారికి ఇది మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వాల్‌నట్స్ ఒక మంచి చిరుతిండిగా ఉంటుంది.

గుండె ఆరోగ్యంవాల్‌నట్స్‌లోని మంచి కొవ్వులు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. వాల్‌నట్స్ తినడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ (%ాణు%) స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె పనితీరును మెరుగుపరచి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తాయి.

ఎగు ఆరోగ్యంవాల్‌నట్స్ తినడం వల్ల పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది గట్ మైక్రోబయోమ్‌ని మెరుగుపరుస్తుంది. శరీరంలో జీర్ణక్రియ బాగా జరిగేందుకు ఇది సహాయపడుతుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి పేగు ఆరోగ్యం శరీరంలో పలు రకాల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

బలమైన ఎముకలువాల్‌నట్స్‌లో భాస్వరం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు అవసరమైన పోషకాలు అందిస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. దీని వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత సమస్యల రాక తగ్గించుకోవచ్చు.

మెదడు ఆరోగ్యంవాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీని వల్ల అల్జీమర్స్ వంటి మెదడు సమస్యల రాక తగ్గవచ్చు.

చర్మం, జుట్టు ఆరోగ్యంవాల్‌నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, వృద్ధాప్య లక్షణాలను ఆలస్యంగా రాకుండా చేయడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు కుదుళ్లకు పోషణ అందించి జుట్టు బలంగా, మెరిసేలా మారుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఇలా శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి.

## ముఖేష్ అంబానీ సంచలన ప్రకటన.. రూ.100కే 90 రోజులు జియో హాట్‌స్టార్

రిలయన్స్ జియో ప్రీపెయిడ్ సిమ్ వాడుతున్న వినియోగదారుల కోసం ముఖేష్ అంబానీ ఒక గొప్ప ప్లాన్‌ను తీసుకొచ్చారు. ఇది కేవలం 100 రూపాయలకే ఉచిత జియో హాట్‌స్టార్ ప్రయోజనాన్ని అందిస్తోంది. ఈ జియో ప్లాన్ గురించి ప్రత్యేకత ఏమిటంటే, రూ. 100 ఖర్చు చేసిన తర్వాత మీరు మొబైల్‌లో మాత్రమే కాకుండా టీవీలో కూడా జియో హాట్‌స్టార్‌ను ఆస్వాదించవచ్చు. జియో హాట్‌స్టార్ కాకుండా ఈ ప్లాన్ అందించే ఇతర ప్రయోజనాలేమిటో తెలుసుకుందాం?జియో 100 ప్లాన్

100 రూపాయల రిలయన్స్ జియో ప్లాన్ కంపెనీ అధికారిక వెబ్‌సైట్ %జీఆశీ.ఆశీఎ% అలాగే కంపెనీ మై జియో యాప్ రెండింటిలోనూ జాబితా చేసింది. ఈ ప్లాన్‌తో జియో హాట్ స్టార్ మాత్రమే కాకుండా ప్రీపెయిడ్ యూజర్లు కూడా కంపెనీ నుండి 5 %+దీ% హై-స్పీడ్ డేటా ప్రయోజనాన్ని పొందుతారు. కానీ డేటా పరిమితిని చేరుకున్న తర్వాత వేగం 64%ఎఎజూం% కి తగ్గుతుందని గుర్తుంచుకోండి.ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే మీ జియో నంబర్‌లో బేస్ ప్లాన్ ఇప్పటికే యాక్టివ్‌గా ఉంటేనే ఈ డేటా ప్లాన్ పనిచేస్తుంది. ఇది డేటా ప్యాక్ కాబట్టి ఈ ప్లాన్‌తో మీకు కాలింగ్, %ూమీ% సౌకర్యాల ప్రయోజనం లభించదు.




కంపెనీ అధికారిక సైట్‌లో ఈ ప్లాన్‌తో ఇచ్చిన సమాచారం ప్రకారం.. మీరు జియో మంత్లీ ప్లాన్‌ని ఉపయోగిస్తుంటే, బేస్ ప్లాన్ గడువు ముగియడానికి 48 గంటల ముందు మీరు బేస్ ప్లాన్‌ను రీఛార్జ్ చేసుకోవాలి. మీరు ఇలా చేస్తేనే మీరు రెండవ, మూడవ నెలలో కూడా జియో హాట్‌స్టార్ ప్రయోజనాలను పొందుతారు.

జియో 100 ప్లాన్ చెల్లుబాటు:ఈ రూ.100 ప్లాన్ మీకు 90 రోజుల పాటు ప్రయోజనాలను అందిస్తుంది. ఈ ప్లాన్‌తో పోటీ పడటానికి ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా అకా %ఎ×% వద్ద 90 రోజుల చెల్లుబాటుతో కేవలం 100 రూపాయలకు జియో హాట్‌స్టార్ ప్రయోజనాన్ని అందించే అటువంటి చౌకైన ప్లాన్ ఏదీ లేదు.ఎయిర్‌టెల్ 7 రోజుల చెల్లుబాటుతో వచ్చే రూ.160కి అత్యంత చౌకైన జియో హాట్‌స్టార్ ప్లాన్‌ను కూడా కలిగి ఉంది. 160 రూపాయలకు మీరు జియో హాట్‌స్టార్‌తో 3 నెలల పాటు 5 %+దీ% హై స్పీడ్ డేటా ప్రయోజనాన్ని పొందుతారు.

## చరిత్ర సృష్టించేందుకు అడుగుదూరంలో కోహ్లీ!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ముగిసింది. టీమిండియా విశ్వవిజేతగా నిలిచింది. ఇక ఇప్పుడు అందరి కళ్లు ఐపీఎల్ 2025పైనే ఉన్నాయి. మరో 8 రోజుల్లో ఈ మెగా లీగ్ ప్రారంభం కానుంది. దీని కోసం క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఐపీఎల్ హిస్టరీలో గ్రేటెస్ట్ బ్యాటర్స్ లో ఒకరైన విరాట్ కోహ్లీకి ఈ సీజన్ లో ఓ అరుదైన రికార్డు ఊరిస్తోంది. అదేంటంటే.. విరాట్ కోహ్లీ కెరీర్ లో 250 ఐపీఎల్ మ్యాచులు ఆడి 8,004 పరుగులు చేశాడు. అందులో 8 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. గత 17 ఏళ్లగా ఒకే ఫ్రాంఛైజీకి ప్రాతినిథ్యం వహిస్తూ నిలకడగా రాణిస్తున్నాడు.ఇప్పుడు అతడు 18వ సీజన్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో టీ20 క్రికెట్ లో చరిత్ర సృష్టించడానికి కేవలం ఒక్క సెంచరీ దూరంలోనే ఉన్నాడు కింగ్ కోహ్లీ. ప్రస్తుతం టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక సెంచరీల నమోదు చేసిన ఆటగాడిగా కోహ్లీ కొనసాగుతున్నాడు. అందులో 8 ఐపీఎల్ లో బాదగా.. ఒకటి అంతర్జాతీయ సెంచరీ. ఆ అంతర్జాతీయ శతకాన్ని 2022లో టీ20 ఆసియా కప్ లో అఫ్ఘానిస్థాన్ పై సాధించాడు. ఓవరాల్ గా అత్యధిక టీ20 సెంచరీలు బాదిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్ గేల్ (22) అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ 11 సెంచరీలతో రెండు ప్లేస్లో ఉండగా, విరాట్ 9 సెంచరీలతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పుడు కోహ్లీ ఐపీఎల్ లో మరో సెంచరీ బాదితే టీ20 క్రికెట్ లో బాబర్ అజామ్ తో కలిసి అత్యధిక సెంచరీల రికార్డును సమం చేసినట్టువుతుంది. అలాగే భారత్ తరఫున 10 సెంచరీలు బాదిన తొలి ప్లేయర్ గా చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రస్తుతం కోహ్లీ ఎలాగో మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. ఐపీఎల్‌లోనూ అదే ఫామ్‌ను కనబర్చిస్తే.. కచ్చితంగా ఒక సెంచరీ చేస్తాడని క్రికెట్ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆర్సీబీ తమ ఫస్ట్ మ్యాచ్‌ను ఈ నెల 22న ఆడనుంది. ఈ ఐపీఎల్ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్‌తో ఆర్సీబీ ఫస్ట్ మ్యాచ్‌లోనే తలపడనుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 14-03-25 (4).pmd 8 3/13/2025, 10:58 PM